III

నమస్తే తెలంగాణ

తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | శుక్రవారం 17 నవంబర్ 2023 www.ntnews.com

కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..
బీఆర్ఎస్‌కు ఓటేస్తే నిరంతర వెలుగులు
తెలంగాణ ప్రజలకు కావాల్సింది

కష్టాలు.. కన్నీళ్లు కాదు
ఆనందబాష్పాలు..
అది బీఆర్ఎస్‌తోనే సాధ్యం

-ఎ.నాగేశ్వరరావు

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

### సామాన్యుల మాట



## గివన్నీ లోకానికి తెల్వాలే..

'ఏసుడే.. కచ్చితంగా కారుకే ఓటు వేసుడే.. ఎన్ని చేసిండు కేసీఆర్.. మాతాతలు ఉపాసం సచ్చింద్రు. ఇప్పుడు పొట్ట నిండా తింటుంద్రు. కొద్దిగైనా ఉండాలి లోకానికి.. చాపలోళ్లకు సాయము.. గొర్లోలకు సాయము.. బర్లు, కల్యాణలక్ష్మి.. పుల్లు కరెంటు ఇస్తున్నడు.. గివన్నీ అర్థం చేసుకోవాలి లోకం. మేం పుట్టినప్పుడు మా ముసలోళ్లు దోమలు కుట్టి సచ్చిన్రు. ఇప్పుడెట్లున్నది.. గివన్నీ లోకానికి తెలవాలి.. మాకు తెలుసు.. నేను ఇంకో పది మందికి చెప్తా.. కారును గెలిపిస్తా'.. అని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని చాపలగుడిసెకు చెందిన జాల కొమురయ్య పేర్కొన్నాడు. ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులకు తేల్చి చెప్పాడు.

**- జాల కొమురయ్య,**
చాపలగుడిసెలు, అల్గునూరు,
తిమ్మాపూర్ మండలం కరీంనగర్ జిల్లా

# జుక్కల్.. అభివృద్ధి జోర్దార్

**కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం • కేసీఆర్ సర్కార్ వచ్చాక ప్రగతి పరుగులు • వెనుకబాటుకు గురైన చోట సంక్షేమ వెలుగులు**

**రాష్ట్రానికి సరిహద్దున ఉండే జుక్కల్ నియోజకవర్గం గతంలో కాంగ్రెస్ పాలకులకు కనిపించలేదు. ఇక్కడి ప్రజల కష్టాలు వాళ్లకు ఎన్నడూ పట్టలేదు. ఫలితంగా 2014లో కేసీఆర్ పాలన వచ్చే వరకు జుక్కల్ అభివృద్ధికి నోచుకోలేదు. కాంగ్రెస్ పాలకులు ఇక్కడి ప్రజల దాహార్తిని తీర్చేందుకు సరిపడా మంచినీటిని కూడా సరఫరా చేయలేదు . చెలిమెలు తోడి నీళ్లు తాగాల్సిన దయనీయ పరిస్థితులు ఇక్కడ ఉండేవి. నిజాంసాగర్ ప్రాజెక్టు వట్టిపోతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వ విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.**

**కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకే జుక్కల్‌లో అభివృద్ధి మొదలయ్యింది. సాగు, తాగునీరు అందుతున్నది. మౌలిక వసతులు మెరుగయ్యాయి. సర్కారు వైద్యం చేరువయ్యింది.**



బిచ్కుందలో గల 30 పడకల దవాఖాన.. దీన్ని ప్రభుత్వం వంద పడకల దవాఖానాగా అప్‌గ్రేడ్ చేసింది

దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గానికి తీరని అన్యాయాన్ని చేసింది. ఈ సరిహద్దు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా ఆగం పట్టించింది. వెనుకబాటుకు కారణమయ్యింది. కాంగ్రెస్ పాలనలో జుక్కల్ ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు వర్ణనాతీతం. తలాపున నిజాంసాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ ఇక్కడి రైతులకు మాత్రం ప్రయోజనం కలుగలేదు. నాలుగుసార్లు కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన సౌదాగర్ గంగారాం ఎన్నడూ రైతుల వెతలు పట్టించుకోలేదు. కనీసం రోడ్ల సౌకర్యాన్ని కల్పించలేదు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక, హన్మంత్ షిండే ఎమ్మెల్యే అయ్యాక జుక్కల్‌లో అభివృద్ధి మొదలయ్యింది. గత పదేండ్లలో జుక్కల్ రూపురేఖలే మారిపోయాయి. అరవై ఏండ్ల పాటు ఇక్కడి ప్రజలు పడ్డ కష్టాలు తీరుతున్నాయి.

జుక్కల్ జిగేల్

### మెరుగైన విద్య, వైద్యం

గతంలో జుక్కల్ ప్రజలకు సరైన వైద్యం కూడా అందేది కాదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే దిక్కయ్యేది. ఎమ్మెల్యే హన్మంత్ షిండే బిచ్కుందలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో 30 పడకల దవాఖాన ఏర్పాటు చేయించారు. పిట్లం, బిచ్కుందలో 100 పడకల దవాఖానల నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. బిచ్కుందలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. గ్రామాల్లోనే ప్రజలకు వైద్యసేవలు అందించేలా పల్లె దవాఖానలను ప్రారంభించారు. నిజాంసాగర్ మండలంలో జూనియర్ కళాశాల, బిచ్కుందలో డిగ్రీ కళాశాలతో పాటు ప్రతి మండలంలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయించారు. గురుకుల, మాడల్ పాఠశాలలు, కస్తుర్బా పాఠశాలలకు నూతన భవనాలు నిర్మింపజేశారు. మన ఊరు మన బడి పథకం కింద పాఠశాలల్లో తరగతి గదులు, మౌలిక వసతులు కల్పించడంతో నియోజకవర్గంలో విద్యావ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి.

### రెండు పంటలకు సాగునీరు

నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికీ సాగునీటిని అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. రూ.436 కోట్ల వ్యయంతో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా నిజాంసాగర్ మండలంలోని మంజీరా పరీవాహక ప్రాంతంలో నాగమడుగు మత్తడిని నిర్మిస్తున్నారు. ఈ పనులు పూర్తయితే నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, బిచ్కుంద, మండలాల్లో సాగునీటి ఇబ్బందులు దూరమవుతాయి. కాళేశ్వరం నీటిని నిజాంసాగర్‌కు మళ్లించడం వల్ల నిజాంసాగర్ ఆయకట్టు కింద రెండు పంటలకు సాగునీరు అందుతున్నది. రైతువేదికలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.



నిజాంసాగర్‌లో దళితబంధు పథకం కింద అందజేసిన వాహనాలు



### సంక్షేమంలో టాప్

**గతంలో** జుక్కల్ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలను ప్రభుత్వం ఎనిమిది మండలాలుగా మార్చి పాలనను ప్రజలకు చేరువ చేసింది. ఇంతవరకు సరైన రోడ్డు సదుపాయం లేని 120 గ్రామాలకు బీటీ రోడ్లు వేయించారు. నిజాంసాగర్ మండలాన్ని దళితబంధు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మొదటి విడతలో 1,298 దళిత కుటుంబాలకు, రెండో విడతలో మరో 277 కుటుంబాలకు పది లక్షలు అందించారు. దీంతో లబ్ధిదారులు ఆర్థికంగా బలోపేతమయ్యారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందజేస్తున్నారు.

### ఫన్‌టాస్టిక్

## ఎల్లో ఎల్లో... కాంగ్రెస్ ఫెల్లో!

'అధ్యక్షా సమావేశం ప్రారంభానికి ముందు నాదో ప్రతిపాదన. మన హస్తం జెండా ఇకపై మూడు రంగుల్లో కాదు, నాలుగు రంగుల్లో ఉండాలి. ఒక రంగు పెంచడం ద్వారా మన బలం పెరిగిందని ప్రజలు, ప్రత్యర్థులకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్టు అవుతుంది.'

***'తుమ్మల గారు మాట్లాడింది మాకు అర్థం కావడం లేదు ...'***

'జానాగారూ... మీరు మాట్లాడింది ఏదో మాకు పెద్ద అర్థం అయినట్టు. వినండి సార్...'

***'కాలం మారింది మనమూ మారాలి. గాంధీ భవన్‌లో ఈ ఫొటోలు ఎవరివి. ఇవన్నీ అవసరమా?..' అని తుమ్మల అనగానే, రేవంత్ మద్దతుగా చేయిఎత్తాడు. 'అన్ని ఫొటోలు పెట్టారు. వీటి మధ్యలో బాబు ఫొటో లేకపోతే మాకు ఎంత అవమానం...!***

'తుమ్మల గారూ... మీరు గాంధీ భవన్‌కు మొదటిసారి వచ్చారు. కాబట్టి ఆ ఫొటోలో ఉన్నవారిని గుర్తించడం లేదేమో. వాళ్లంతా స్వాతంత్ర్య సమర యోధులు. ఆయన మహాత్మాగాంధీ, ఇది జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహద్దూర్ శాస్త్రి , సుభాష్ చంద్రబోస్, మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావుల ఫొటోలు. గాంధీభవన్‌లో అవి మొదటి నుంచి ఉన్నాయి.'

***'ఏమో మాకు తెలుగు దేశం స్వతంత్ర పోరాటం జరిపింది. ఇందిరా గాంధీని ఎదురించింది... అంటూ మా బాబు చెప్పిన చరిత్ర మాత్రమే తెలుసు. వీళ్ల గురించి తెలియదు. మీరు వెంటనే తెలుగుదేశం చరిత్రను తెలిపే ఫొటోలు ఇక్కడ పెట్టండి. అప్పటి వరకూ ఈ సభకు నిండుదనం రాదు'***

'తుమ్మలకు మద్దతుగా రేవంత్ మళ్లీ చేయి ఎత్తాడు. సభ పచ్చ చొక్కాలు, పచ్చ కండువాలతో కళకళలాడుతున్నది. మూడు రంగుల వాళ్ళు అయోమయంగా చూడసాగారు. వారంతా జానారెడ్డి దగ్గరికి వెళ్లి మనం గాంధీ భవన్‌లో హస్తం మీటింగ్‌కు వచ్చామో, ఎన్టీఆర్ భవన్‌లో సైకిల్ మీటింగ్‌కు వచ్చామో అర్థం కావడం లేదు అన్నారు'

***'నాకు రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉంది. కమ్యూనిస్టుల జెండాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఎర్ర రంగులో ధగధగలాడుతుంటాయి. తీరా ఎన్నికల్లో ఓట్లు రావు. నాయకులు, కార్యకర్తలు, జెండాలు మోసేవాళ్లు, ఎన్నికల్లో పోటీ చేసే వాళ్లూ వాళ్లే. వాళ్లకు ఓటు వేసుకునేది కూడా వాళ్లే. అందుకే అంతరించిపోయారు. తెలంగాణలో ఆ స్థానాన్ని ఇప్పుడు సైకిల్ వాళ్ళు తీసుకున్నారు. వీళ్ల జెండాలు, వీళ్ళ నాయకులు, వీళ్ళ ఓట్లు... అన్నీ వీళ్లే. కంగారు పడకండి, మనకేమీ ప్రమాదం లేదు'***

'సార్ మీరు ఇలానే చెబుతున్నారు. పీసీసీ పీఠం కూడా సైకిల్ వాళ్లే లాగేసుకున్నారు. సభలో కాంగ్రెస్ నాయకుల పేర్ల ప్రస్తావన లేదు కానీ, టీడీపీ నాయకుల భజన మాత్రం సాగుతున్నది'





***'మీరంతా నిశ్శబ్దంగా కూర్చుంటే నాదో తీర్మానం'***

'తుమ్మలగారూ... తీర్మానం చదవండి'

***'మాది ఒక్క రంగు. మీవి మూడు రంగులు. ఇకపై మన పార్టీ జెండా నాలుగు రంగుల్లో ఉండాలి'***

'రేవంత్ తుమ్మలను కౌగిలించుకొని అంగీకారం తెలిపారు. సైకిల్ లానే హస్తాన్ని ఎక్కడికో తీసుకువెళతాం అని ప్రతిజ్ఞ చేశారు'


***'పచ్చ చొక్కాల వాళ్ళు ఆనందంతో గెంతారు. ఉత్సాహంగా ఒకరినొకరు ఎత్తుకున్నారు.'***

'ఈ సందడిలో కిందపడ్డ జానారెడ్డి తన కళ్ళ జోడు వెతుక్కుంటూ, తనలానే కాంగ్రెస్ సీనియర్‌లు అందరూ కిందపడిపోవడంతో ఏం జరుగుతుందో అర్థం కాలేదు.

'తెలుగు కాంగ్రెస్... వర్థిల్లాలీ... అంటూ నినాదాలు వినిపించాయి.'

■ మురళి

### ద లీడర్..



నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన సామూహిక వివాహాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఆయన సతీమణి జమున

# మనసున్న మారాజు మర్రి

## నాడు పాలమూరు వలస కూలీ.. నేడు దిగ్గజ వ్యాపారవేత్త

**సేవనే లక్ష్యంగా ఎంజేఆర్ ట్రస్టు ఏర్పాటు**
**సొంత డబ్బుతో సామూహిక వివాహాలు**
**పేదలకు ప్రతినిధిగా..యువతకు పెద్దన్నగా**
**ఆదర్శనీయం ఎమ్మెల్యే మర్రి జీవన ప్రస్థానం**

**మనిషి పుట్టుక, చావు చేతుల్లో లేదు. పుట్టినంక మనకంటూ ఓ చరిత్ర ఉండాలన్నది ఆయన లక్ష్యం. పదో తరగతి చదువుతున్న రోజుల్లోనే తనలా పేదరికంతో ఎవరూ బాధపడకూడదని భావించారు. తల్లిదండ్రులకు భారం కావద్దని పట్నం వెళ్లి పనిలో చేరారు. కష్టాన్ని, క్రమశిక్షణను నమ్ముకున్నారు. ఒకప్పుడు బట్టల షాపులో పనిచేసిన ఆయన ఇప్పుడు ఎన్నో షాపులకు ఓనరయ్యారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ వ్యాపార దిగ్గజంగా ఎదిగారు. నిరుపేదల జీవితాల్లో సంతోషాలు నింపాలనే లక్ష్యంతో ఎంజేఆర్ ట్రస్టు నెలకొల్పారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు మర్రి జనార్దన్‌రెడ్డి.**

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన దంపతులు మర్రి అమృతమ్మ-జంగిరెడ్డిల పెద్దకొడుకు జనార్దన్ రెడ్డి. ఒక్క ఎకరం భూమి మాత్రమే కలిగిన నిరుపేద కుటుంబం. పదో తరగతి వరకు చదివిన ఆయన పొట్టకూటి కోసం పట్నం వలస వెళ్లారు. ఓ బట్టల దుకాణంలో పనికి కుదిరారు. రేయింబవళ్లు కష్టపడి పనిచేశారు. తాను పనిచేసిన జేసీ కార్నర్ దుకాణంతోనే ఆయనకు అదృష్టం కలిసి వచ్చింది. జేసీ బ్రదర్స్, చెన్నై షాపింగ్ మాల్స్ అధినేతగా ఎదిగారు. తెలుగు రాష్ట్రాల్లో వ్యాపారాన్ని విస్తరించారు. ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదిగిన మర్రి జనార్దన్‌రెడ్డి, పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎంజేఆర్ ట్రస్టును నెలకొల్పారు. ట్రస్టు ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వేలాది నిరుదపేద జంటలకు పెండ్లిండ్లు చేశారు. నిరుద్యోగ యువతకు పోలీసు, ఉపాధ్యాయ, గ్రూప్స్ శిక్షణ, ఉచితంగా వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ అందించారు. తిమ్మాజిపేటలో కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ జెడ్పీ పాఠశాల భవనాన్ని నిర్మించారు. తాడూరు, సిర్సవాడలో పాఠశాల భవనాలను ఆధునీకరించారు. మర్రన్న క్యాంటిన్‌ను ఏర్పాటు చేసి ప్రతిరోజూ రూ.5కే భోజనం అందజేస్తున్నారు. 20 వేల మందికి డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించారు. ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజేతగా నిలిచారు.





నాగర్‌కర్నూల్‌లో మర్రి జనార్దన్‌రెడ్డి అందిస్తున్న రూ.5 భోజనం క్యాంటిన్

### ప్రగతి బాటలు..

**రెండుసార్లు** ఎమ్మెల్యేగా గెలుపొందిన మర్రి జనార్దన్‌రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంగా ఏర్పాటయ్యింది. అత్యంత సుందరంగా మినీ ట్యాంక్‌బండ్‌ను నిర్మింపజేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టును పూర్తి చేయించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పనులు పూర్తయ్యాయి. మార్కండేయ రిజర్వాయర్ పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ భవనం, ప్రజావసరాలకు అనుగుణంగా పట్టణంలోని అనేక రోడ్లను విస్తరించారు. భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేశారు. ఎల్ఈడీ బల్బులతో విద్యుద్దీకరించారు. భారీగా మొక్కలు నాటి హరిత పట్టణంగా తీర్చిదిద్దారు. అనేక గ్రామాలకు మౌలిక వసతులు కల్పించారు. గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కండ్లారా చూస్తున్న ప్రజలు జనార్దన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా జై కొడుతున్నారు.

### మనభాష

## పాఠ్యపుస్తకాల్లో తెలంగాణం

**తెలంగాణ భాష, యాస, మాండలికానికి చోటు**

**సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ స్కూళ్లల్లోనూ తెలుగు**

రాష్ట్రం సిద్ధించాక తెలంగాణ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను తెలంగాణీకరించింది. దాదాపు అన్ని తరగతుల్లో తెలంగాణ భాష, యాస, మండలికం, చరిత్రకు చోటు కల్పించింది. మన స్వీయ అస్తిత్వానికి విద్యార్థుల పాఠ్య పుస్తకాలు ప్రతీకగా నిలుస్తున్నాయి. మరుగున పడ్డ కళాకారులు కాపు రాజయ్య, కొండపల్లి శేషగిరిరావుసహా ఎంతో తెలంగాణ మంది కవులు, పండుగలు, 100 సాహిత్యకారులకు విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో చోటు దక్కింది. బతుకమ్మ, బోనాలు, సమ్మక్కసారక్క జాతరలు ఇప్పుడు పుస్తకాల్లో అక్షరీకరించబడ్డాయి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ వంటి జాతీయ అంతర్జాతీయ స్కూళ్లల్లోనూ తెలుగును తప్పనిసరి చేసింది.





### పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ పాఠాలు మచ్చుకు

- పాకాల యశోదారెడ్డి తెలంగాణ మాండలికంలో రాసిన కొత్తబాట అనే కథను 10వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో చేర్చారు. ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ జీవిత చరిత్రను పరిచయం చేశారు. తెలంగాణ వీరుల ప్రాశస్త్యాన్ని తెలిపే డాక్టర్ దాశరథి రచించిన వీర తెలంగాణ పాఠ్యాంశాన్ని చేర్చారు.
- 9వ తరగతి తెలుగు పుస్తకంలో సంగెం లక్ష్మీబాయి ఆత్మకథను ఉద్యమ స్ఫూర్తి పేరుతో పాఠ్యాంశంగా మలిచారు. నేనెరిగిన బూర్గుల పేరుతో పీవీ నరసింహారావు వ్యాసాన్ని పరిచయం చేశారు. ఉపవాచకంలో సురవరం ప్రతాపరెడ్డి, ప్రొ. జయశంకర్, కాళోజీ, కుమ్రం భీం జీవిత చరిత్రలకు చోటిచ్చారు.
- 8వ తరగతిలో చిందు, ఎల్లమ్మ, జానపద కళలను పరిచయం చేశారు. షోయబుల్లాఖాన్, వట్టికోట ఆళ్వారుస్వామి, చాకలి ఐలమ్మ పాఠాలను చేర్చారు.
- 7వ తరగతిలో చెరబండ రాజు గేయం ఏ కులం, రాణి శంకరమ్మ వీరగాథ, రుద్రమదేవి, ఆరుట్ల జీవిత విశేషాలను పొందుపరిచారు.
- 5వ తరగతిలో సాలార్‌జంగ్ మ్యూజియం, యాదగిరిగుట్ట, చిట్యాల ఐలమ్మ పాఠాన్ని చేర్చారు.
- 4వ తరగతిలో వినాయకచవితి, రంజాన్, నేను గోదావరిని, తెలంగాణ పిల్లలారా చేర్చగా, 4వ తరగతి తెలుగులో 'కాళేశ్వరం' పేరుతో పాఠ్యాంశాన్ని పొందుపరిచారు.

... మల్లేశం